జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 4, ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ముంబై టు హైదరాబాద్ డ్రగ్స్ రవాణా

**- ముంబై నుంచి నైజీరియా మహిళ తీసుకు వచ్చిన వైనం**
**- 2.35 లక్షల విలువ చేసే 7.5 గ్రాముల కొకైన్ స్వాధీనం.**
**- నైజీరియా మహిళ అరెస్ట్**



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి): ముంబై నుంచి హైదరాబాద్ కు నైజీరియన్ మహిళ డ్రగ్స్ తీసుకొస్తుందనే సమాచారం మేరకు సికింద్రాబాద్ డిటిఎఫ్ సిఐ సౌజన్య, ఎస్సై శివకృష్ణ సిబ్బంది కలిసి వలపన్ని నిందితురాలను పట్టుకున్నారు. నైజీరియన్ జేమ్స్ టెస్లింగ్ యామ్యూనల్ వద్ద ఉన్న 7




# శ్రియ సరన్ పోషక విలువలుండే ఆహారాన్ని తీసుకోవాలి

**- ఎఫ్ఎస్ఎస్ఐ అధికారిణి అమృత శ్రీ పరిశ్రమలు ఫుడ్ సేఫ్టీ నియమాలను బలోపేతం చేయాలని**

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి): సినీ నటి శ్రియా సరన్ భారతదేశపు తొలి ఫోర్టిఫైడ్ ప్రోటీన్ ప్లస్ మల్టిగ్రేన్ అట్టా మినార్ ను ఆవిష్కరించారు. ఇది దేశంలో విస్తృతంగా ఉన్న పోషకాహార లోపాలను తగ్గించడానికి ఉద్దేశించబడింది.ఈ ఉత్పత్తి ఆవిష్కరణ కార్యక్రమంలో చెఫ్ సంజయ్ తుమ్మ, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అవ్నీష్ కుమార్, శ్రీ సాయి రోలర్ ఫ్లోర్ మిల్స్ డైరెక్టర్ ఆదిత్య బన్సల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వి.శేషికరన్, టెక్నోసర్వ్ సీనియర్ ప్రాక్టీస్ లీడర్ మరియు మిల్లర్స్ ఫర్ న్యూట్రిషన్ (ఆసియా) ప్రోగ్రామ్ లీడ్ మోనోజిత్ ఇంద్ర పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గురువారం మాదాపూర్ లోని హోటల్ కోహినూర్ లో జరిగింది.కొత్తగా విడుదలైన ఈ పిండి సంప్రదాయ ఆహారం మరియు ఆధునిక పోషక అవసరాల మధ్య ఉన్న



అంతరాన్ని తగ్గించడానికి రూపుదిద్దుకుంది. ఇది సాధారణ గోధుమ పిండితో పోలిస్తే 50% ఎక్కువ ప్రోటీన్ అందిస్తుంది. కేవలం మూడు రొట్టెలతోనే ఒక పెద్దవారి రోజువారీ ప్రోటీన్ అవసరంలో దాదాపు మూడవ వంతు అందిస్తుంది.ఈ పిండి లో ప్రీమి

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం..!

**ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్**



నందిగామ, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి); ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో సర్పంచ్ గోవు అంజమ్మ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, సర్పంచ్ గబ్రు చౌహాన్, మాజీ సర్పంచ్ లు రమేష్ గౌడ్, రాజు నాయక్, రవి కుమార్, జ్ఞానేశ్వర్, రవీంద్ర గౌడ్,


# ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సత్కారం



**-మీడియా ఐక్యతతో సమాజానికి మేలు**
**-నూతన కమిటీకి అభినందనలు తెలిపిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్, పూడూరి జితేందర్ రెడ్డి**

# దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

**- నివాళులర్పించిన మధుయాష్కిగౌడ్**



ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి: ఐక్యత, చైతన్యం ద్వారానే బీసీలు రాజకీయంగా.. ఆర్థికంగా, వ్యాపారంగా ఎదుగగలరని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. కురుమ యువ చైతన్య

# గుడ్ ఫ్రైడే ఆచరణలో ఎమ్మెల్యే శ్రీగణేష్

**గుడ్ ఫ్రైడే సందర్భంగా శాంతి, ప్రేమ, క్షమ విలువలను వివరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్**



బోయిన్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి): యేసుక్రీస్తు త్యాగపూరిత ప్రేమను స్మరించుకుంటూ గుడ్ ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన సువార్త శాంతి ర్యాలీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ లోని కేజేఆర్ గార్డెన్స్ నుండి లైఫ్ ఛేంజింగ్ రివైవల్ చర్చ్ -- పి.జే. స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈ శాంతి ర్యాలీ ప్రారంభమైంది. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, యేసుక్రీస్తు సిలువపై చేసిన త్యాగం మానవాళి విమోచనకు సంకేతమని తెలిపారు.సకల మానవుల పాపాల విమోచన కోసం

# ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సత్కారం

**-మీడియా ఐక్యతతో సమాజానికి మేలు**

**-నూతన కమిటీకి అభినందనలు తెలిపిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్, పూడూరి జితేందర్ రెడ్డి**



**ఉప్పల్, ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రాంతంలో మీడియా ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్న ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా) అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్ వారి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా పిల్లి నాగరాజు ముదిరాజ్ పూడూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత మీడియాపై ఉందని తెలిపారు. మీడియా ఐక్యతతో పనిచేస్తే ప్రజలకు మరింత న్యాయం జరిగే అవకాశముందని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. నిజాయితీతో వార్తలను ప్రజలకు అందిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అదే విధంగా ఉప్పల్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి లు మాట్లాడుతూ, మీడియా ఐక్యతతోనే సంస్థ బలపడుతుందని, సభ్యులందరూ కలిసి పనిచేస్తే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలమని తెలిపారు. భవిష్యత్తులో మీడియా ప్రతిష్టను మరింత పెంచేలా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు పంగ మహేందర్ రెడ్డి పంగ రాజేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే క్రాస్ ర్యాలీ



**బాలానగర్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** లోక రక్షకుడు ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరిస్తూ సనత్‌నగర్ నియోజకవర్గంలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాస్ ర్యాలీ (సిలువ యాత్ర) స్థానికులందరినీ ఆలోచింపజేసింది. స్థానిక ఇమ్మానుయేల్ ఎం.బి. చర్చి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని పాస్టర్ రెవ. ఎ. శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించారు. ఏసుక్రీస్తు తన మరణం ద్వారా మానవాళికి అందించిన త్యాగాన్ని, ఆయన పడిన శ్రమలను గుర్తుచేస్తూ భక్తులు నిశ్శబ్దంగా, భక్తి భావంతో ఆధ్యాత్మికంగా పురవీధుల గుండా సాగారు. ఏసుక్రీస్తు సిలువను మోస్తున్న దృశ్యాలు, ఆయన కష్టాలను ప్రతిబింబించే కథాంశాలు ఈ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా రెవ. ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ మానవాళి మనుగడ కోసం, పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాలను బలి ఇచ్చారు. ఆయన చూపిన ప్రేమ, దయ, కరుణ, క్షమాగుణం నేటి సమాజానికి ఎంతో అవసరం. క్రీస్తు మార్గంలో నడుస్తూ తోటివారి పట్ల జాలిని ప్రదర్శించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి." ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ పరిధిలోని వివిధ చర్చిల ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో ఐక్యంగా పాల్గొన్నారు. ముఖ్యంగా మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సి.ఎస్.ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియోన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలోరేవ్. కె.జె. క్లెమెంట్, గేర్షోన్ ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజగోపాల్, కె.సి. నిస్సి జోష్వా, బెంజమిన్ డబెట్టా, కె. సనీల్, బిజి విలియం తదితరులు పర్యవేక్షకులుగా వ్యవహరించి, వేడుకలు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

**- నివాళులర్పించిన మధుయాష్కిగౌడ్**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఐక్యత, చైతన్యం ద్వారానే బీసీలు రాజకీయంగా.. ఆర్థికంగా, వ్యాపారంగా ఎదుగగలరని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహావిష్కరణ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మధుయాష్కి దొడ్డి కొమరయ్య గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్కే గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ.. నిజాం అరాచక పాలన, దేశ్ ముఖ్ ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి తో బహుజనులు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు. డబ్బుమయమైన ప్రస్తుత రాజకీయాలను ఆర్థికంగా ఎదుర్కొనే ఎదుర్కొనే స్తోమత బీసీలకు లేదని.. కేవలం చైతన్యం ద్వారానే రాజ్యాధికారం సాధించగలమని సూచించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో ప్రాణాలు పోగొట్టుకొని అన్ని విధాలుగా నష్టపోయింది బీసీలేనని తెలంగాణ వచ్చాక కూడా అన్ని విధాలుగా నష్టపోయింది కూడా బీసీ లేనని పేర్కొన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గొర్లు బర్లు ఇచ్చి వాళ్ళు మాత్రం వేల కోట్లు దోచుకున్నారన్నారు. చైతన్యం లేకనే బీసీలు ఎన్నికల్లో నిలబడితే గెలిపించుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల సంఘాలలో కొందరు దోపిడీదారులు ఉంటారని వారిని గుర్తించి పక్కకు పెట్టినప్పుడే.. సంఘం, కులం బలపడుతుందని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హాయంలో నగరంలో కల్లు దుకాణాలను బంద్ చేస్తే తాను నిజాం కాలేజీలో సభ పెట్టి పోరాడానని పేర్కొన్నారు. కుల సంఘాల భవనాలను ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాపార ధోరణిని ఆ కుల సంఘాల ప్రతినిధులు చైతన్యంతో తిప్పుకొట్టాలని సూచించారు. కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ కురుమ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు మల్లేష్ కురుమ , బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ , రాష్ట్ర నాయకులు రవికుమార్ కురుమ, కే వెంకటేశ్ కురుమ, గౌడ్ రాజకుమార్ రావుల ఐలయ్య హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్ , రేణు గౌడ్ శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం..!

**ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్**



**నందిగామ, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి);** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో సర్పంచ్ గోవు అంజమ్మ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, సర్పంచ్ గబ్రు చౌహాన్, మాజీ సర్పంచ్ లు రమేష్ గౌడ్, రాజు నాయక్, రవి కుమార్, జ్ఞానేశ్వర్, రవీంద్ర గౌడ్, వార్డు సభ్యులు రామచంద్ర, అవినాష్, శ్రీను, అంజయ్య, రాఘవేందర్, చందు, శ్రీరాములు, శివయ్య, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పితృవాక్య పరిపాలుడు శ్రీ రాముడు...భక్తిని మించిన అస్త్రం లేదని నిరూపించిన హనుమాన్

**-టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** హనుమాన్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి కాలనీలోను హనుమాన్ శోభాయాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద రామసేన కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధి ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శోభా యాత్రకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తండ్రి మాటని జవదాటని శ్రీరాముడు పితృ వాక్య పరిపాలకుడు అని అలాంటి రాముడి సేవకుడిగా హనుమంతుడి సేవలు అందరికీ అనుసరణీయ మనీ ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ ,సాయిబాబా చౌదరి, అరవింద్ రెడ్డి, రంగమోహన్, శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, గంధం రాజు, గోపాల్ చౌదరి, ఫణిందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమం ఉధృతం

**-ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ**

**-దేవరంపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక**

**-అధ్యక్షుడిగా ఎర్రవల్లి బిక్షపతి మాదిగ**



**చేవెళ్ల, ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటాలు కొనసాగిస్తుందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శివశంకర్ మాదిగ మాట్లాడుతూ...దేశంలో 31 సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతున్న సామాజిక ఉద్యమంగా ఎమ్మార్పీఎస్ ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. దండోరా ఉద్యమం మాదిగలకే పరిమితం కాకుండా అన్ని పీడిత వర్గాలకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. పాలకులు విస్మరించిన సమస్యలను ప్రజల అజెండాగా తీసుకుని పోరాటాలు నిర్వహించడం ద్వారా అనేక సంక్షేమ పథకాలను సాధించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ, పింఛన్లు, రేషన్ బియ్యం పెంపు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అంశాల్లో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

**దేవరంపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ**

గ్రామ అధ్యక్షుడిగా ఎర్రవల్లి బిక్షపతి మాదిగ, ఉపాధ్యక్షుడిగా ఎర్రవల్లి రమేష్ మాదిగ, కార్యదర్శిగా గడ్డమీద శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మెత్తల నరసింహులు మాదిగ, కోశాధికారిగా బండమీది శివయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా బండమీది నవీన్ మాదిగలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కడమూరి నరేందర్, హైతబాద్ బాలు, హైతబాద్ యాదయ్య, బండమీది ప్రవీణ్, బేగర జంగయ్య, ఎర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే ఆచరణలో ఎమ్మెల్యే శ్రీ గణేష్

## గుడ్ ఫ్రైడే సందర్భంగా శాంతి, ప్రేమ, క్షమ విలువలను వివరించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** యేసుక్రీస్తు త్యాగపూరిత ప్రేమను స్మరించుకుంటూ గుడ్ ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన సువార్త శాంతి ర్యాలీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ లోని కేజేఆర్ గార్డెన్స్ నుండి లైఫ్ ఛేంజింగ్ రివైవల్ చర్చ్ -- పి. జే. స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈ శాంతి ర్యాలీ ప్రారంభమైంది. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, యేసుక్రీస్తు సిలువపై చేసిన త్యాగం మానవాళి విమోచనకు సంకేతమని తెలిపారు. సకల మానవుల పాపాల విమోచన కోసం యేసుక్రీస్తు తన ప్రాణాలను త్యాగం చేశారని, అందుకే ఆయన మరణించిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారని పేర్కొన్నారు. అలాగే ఈస్టర్ సండే రోజున యేసుక్రీస్తు పునరుత్థానం జరగబోతుందనే విశ్వాసంతో భక్తులు ఆధ్యాత్మిక చింతనలో పాల్గొంటారని చెప్పారు. సిలువపై యేసు ప్రభువు చూపించిన ప్రేమ, క్షమ, శాంతి, సహనం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ శాంతి ర్యాలీలో క్రైస్తవ భక్తులు, చర్చ్ ప్రతినిధులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం

## పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** హాస్మత్‌పేట్ 264వ డివిజన్ అంజయ్య నగర్ కట్ట మైసమ్మ నగర్‌లో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై దొడ్డి కొమురయ్య సాయుధ పోరాట యోధుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి కురుమ సంఘం అధ్యక్షులు కరే జంగయ్య కూర్మ, సీనియర్ నాయకులు గడ్డం నర్సింగరావు, పోచయ్య, మట్టి శ్రీనివాస్, ఐలేష్, తిరుపతి, బుర్రి యాదగిరి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. కురుమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 0 3 (ప్రజాజ్యోతి)** కుంట్లూరు డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నగర్ కాలనీలో నూతనంగా శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఈ కార్యక్రమానికి రావలసి ఉండగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో తీరిక లేకుండా ఉండడంతో ఆయన పోయారని ఆలయ కమిటీ తెలియజేసింది. ఈ క్రమంలో ఆలయ నిర్మాణ దాతలు,ఎస్వీ డెవలపర్స్ నిర్వాహకులు సుర్వి సురేష్,సుర్వి శ్రీనివాస్, జయ ప్రకాష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు బాబురావు,సయ్యద్ పాషా, ఆలయ కమిటీ సలహాదారులు రూపాని సత్యనారాయణ, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామయ్య, కోశాధికారి నరసింహ గౌడ్, ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ దూసరి వెంకటేష్,ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరులోని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్లి మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి, మెమొంటోను అందజేశారు. శ్రీ-శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని కోరడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ



వీలైనంత త్వరలో జయప్రకాష్ నగర్ కాలనీలోని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుంటానని హామీ ఇచ్చినట్లుగా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అను కిరణ్ రెడ్డి, కొండల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జోర్కా శ్రీరాములు,ఎండి ఖలీల్, జి. నరేష్, ఎం. మహేష్, వరికుప్పల సత్యనారాయణ, రఫిక్, జంగయ్య ముదిరాజ్, తరుణ్ కుమార్, కొండ శ్రీనివాస్, గణేష్, యూత్ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రియ సరన్ పోషక విలువలుండే ఆహారాన్ని తీసుకోవాలి

**- ఎఫ్ఎస్ఎస్ఐ అధికారిణి అమృత శ్రీ పరిశ్రమలు ఫుడ్ సేఫ్టీ నియమాలను బలోపేతం చేయాలని**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** సినీ నటి శ్రియా సరన్ భారతదేశపు తొలి ఫోర్టిఫైడ్ ప్రోటీన్ ప్లస్ మల్టిగ్రేన్ అట్టా మినార్ ను ఆవిష్కరించారు. ఇది దేశంలో విస్తృతంగా ఉన్న పోషకాహార లోపాలను తగ్గించడానికి ఉద్దేశించబడింది. ఈ ఉత్పత్తి ఆవిష్కరణ కార్యక్రమంలో చెఫ్ సంజయ్ తుమ్మ, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అవ్నీష్ కుమార్, శ్రీ సాయి రోలర్ ఫ్లోర్ మిల్స్ డైరెక్టర్ ఆదిత్య బన్సల్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వి. శేషికరన్, టెక్నోసర్వ్ సీనియర్ ప్రాక్టీస్ లీడర్ మరియు మిల్లర్స్ ఫర్ న్యూట్రిషన్ (ఆసియా) ప్రోగ్రామ్ లీడ్ మోనోజిత్ ఇంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురువారం మాదాపూర్ లోని హోటల్ కోహినూర్ లో జరిగింది. కొత్తగా విడుదలైన ఈ పిండి సంప్రదాయ ఆహారం మరియు ఆధునిక పోషక అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి రూపుదిద్దుకుంది. ఇది సాధారణ గోధుమ పిండితో పోలిస్తే 50% ఎక్కువ ప్రోటీన్ అందిస్తుంది. కేవలం మూడు రొట్టెలతోనే ఒక పెద్దవారి రోజువారీ ప్రోటీన్ అవసరంలో దాదాపు మూడవ వంతు అందిస్తుంది. ఈ పిండి లో ప్రీమియం శర్బతి గోధుమతో పాటు సోయా, మక్కజొన్న, శనగలను కలిపి, ప్లాంట్-బేస్డ్ ప్రోటీన్ ఐసోలేట్స్ మరియు ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి 12, జింక్, విటమిన్ ఎ వంటి ముఖ్యమైన సూక్ష్మ పోషకాలను చేర్చారు. ఇది హిడెన్ హంగర్‌ను తగ్గించడంలో, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రియా సరన్, మారుతున్న ఆహార అలవాట్లు పోషక లోపాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఫోర్టిఫైడ్ ఆహారం ఈ లోపాలను తగ్గించి, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అన్నారు. డాక్టర్ వి. శేషికరన్ మాట్లాడుతూ... ఫుడ్ ఫోర్టిఫికేషన్ సూక్ష్మ పోషక లోపాలను తగ్గించడానికి విస్తృతంగా అమలు చేయగలిగే స్థిరమైన వ్యూహమని తెలిపారు. ముఖ్యంగా గోధుమ పిండి వంటి ప్రధాన ఆహారాలలో దీన్ని చేర్చడం వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గి, దేశ ఆర్థిక వ్యవస్థపై భారం కూడా తగ్గుతుందని అన్నారు. తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగానికి చెందిన అమృత శ్రీ, ఆహార భద్రతకు సంబంధించిన నియంత్రణ వ్యవస్థను వివరించారు. అలాగే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేపడుతున్న ఫోర్టిఫికేషన్ కార్యక్రమాలకు పరిశ్రమలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈట్ రైట్ ఇండియా క్లీన్ స్ట్రీట్ ఫుడ్ హబ్, ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు.



# ముంబై టు హైదరాబాద్ డ్రగ్స్ రవాణా

**- ముంబై నుంచి నైజీరియా మహిళ తీసుకు వచ్చిన వైనం**

**- 2.35 లక్షల విలువ చేసే 7.5 గ్రాముల కొకైన్ స్వాధీనం.**

**- నైజీరియా మహిళ అరెస్ట్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** ముంబై నుంచి హైదరాబాద్ కు నైజీరియన్ మహిళ డ్రగ్స్ తీసుకొస్తుందనే సమాచారం మేరకు సికింద్రాబాద్ డిటిఎఫ్ సిఐ సౌజన్య, ఎస్సై శివకృష్ణ సిబ్బంది కలిసి వలపన్ని నిందితురాలను పట్టుకున్నారు. నైజీరియన్ జేమ్స్ టెస్లింగ్ యామ్యూనల్ వద్ద ఉన్న 7.5 కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. ముంబై నుంచి పారడైజ్ ప్రాంతంలోని సన్ సైన్ ఆసుపత్రి కి ప్రాంతానికి వస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సీఐ సౌజన్య ఎస్సై శివకృష్ణ కానిస్టేబుల్ రాజు రవి శిల్ప కలిసి కాపుగాసి ముంబై నుంచి సన్షైన్ హాస్పిటల్ ప్రాంతంలోకి ఆటోలో వచ్చిన నైజీరియన్ మహిళను డిటిఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. నిందితురాలు వద్ద ఐదు పాకెట్లలో ఉన్న 7.5 గ్రామ్స్ కొకైను స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో గ్రాముకురూ 15000 చొప్పున కొనుగోలు చేసి హైదరాబాదులో రూ 30 వేల కు గ్రామ చొప్పున అమ్మడానికి డ్రగ్స్ ను తీసుకు వచ్చినట్లు విచారణలో వెల్లడయ్యింది. నిందితురాలను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. కొకైన్ పట్టుకున్న డిటిఎఫ్ సికింద్రాబాద్ ఎక్సైజ్ డిటిఎఫ్ సిఐ సౌజన్యతో పాటు సిబ్బందిని హైదరాబాద్ డిసి అనిల్ కుమార్ రెడ్డి, ఏఎస్ శ్రీనివాసరావు. అభినందించారు.

# హనుమాన్ ఆలయాన్ని నిర్మించాలనే చిరకాల కోరిక నెరవేరింది

## - జయప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షులు సముద్రాల సుధాకర్

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి)** గుంటూరు డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయాన్ని నిర్మించాలనే తన చిరకాల కోరిక నేటికీ నెరవేరిందని జయ ప్రకాష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా తమ కాలనీలో ఆలయాన్ని నిర్మించాలని భావించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదన్నారు. ఎలాగైనా సరే ఆలయాన్ని నిర్మించాలని లక్ష్యంతో కాలనీలో ఉన్న 20 మంది సభ్యులను కలుసుకొని వ్యక్తికి పదివేల రూపాయల చొప్పున చందాలు వేసుకొని ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావించి తాను అనుకున్న స్థలంలో నిర్మాణ పనులకు ప్రారంభించామన్నారు. ఆలయ నిర్మాణ పనులకు మరికొంత డబ్బు అవసరమని భావించి తమకు సన్నిహితుడైన ఎస్. వి డెవలపర్స్ నిర్వాహకుడు సుర్వి సురేష్ ను కలుసుకొని ఆలయ నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరడం జరిగిందన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ఆలయ నిర్మాణానికి కావలసిన డబ్బులను మొత్తం తానే సమకూరుస్తానని ముందుకు వచ్చాడన్నారు,మీరు చందా రూపంలో సేకరించిన డబ్బులను తిరిగి వాపస్ తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. అందుకు తాము కూడా సమ్మతించడం జరిగిందన్నారు. కేవలం మూడు నెలల వ్యవధి లోపల తాను ఎక్కడ ఆలయాన్ని నిర్మించాలని భావించానో అక్కడే నిర్మాణం పూర్తి కావడం తనకు ఆత్మసంతృప్తినిచ్చిందన్నారు. శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ



స్వామి వారు తన ఆలయాన్ని సుర్వి సురేష్ చేతుల మీదుగా నిర్మింప చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దైవకార్యానికి ముందుకు వచ్చి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసిన సుర్వి సురేష్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతోనే ఈ దైవకార్యం నెరవేరింది అన్నారు. ఆలయ నిర్మాణం ఎంత వేగంగా జరిగిందంటే అటువైపు ఉన్న కుంట్లూరు వాసులకు గాని, ఇటువైపు ఉన్న గృహకల్ప నివాసులకు గాని తెలియదన్నారు. గతంలోనూ కాలనీవాసులం అందరం కలిసి చందాలు పోగేసి ఒక దేవాలయాన్ని నిర్మించుకున్నామని ఆయన గుర్తు చేశారు. శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు జయప్రకాష్ నగర్ కాలనీ వాసులందరిపై ఉండాలని, వారందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

## నివాళులర్పించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దీవి రెడ్డి సుధీర్ రెడ్డి




**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్బీనగర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహావిష్కరణ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం అణగారిన ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అగ్నికణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు .దొడ్డి కొమురయ్య కురుమ జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్. శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య కురుమ తన త్యాగంతో తెలంగాణ ప్రజల్లో తిరుగుబాటు జ్యోతి రగిలించి,దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని నూరిపోశారు. ఆయన చూపించిన మార్గం, పోరాట స్ఫూర్తి నేటికీ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి మరియు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి విప్లవ వీరుడు తెలంగాణ వేగుచుక్క దొడ్డి కొమరయ్య

## - హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ లోని శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఘనంగా ఆవిష్కరించారు దొడ్డి కొమురయ్య గొప్ప విప్లవ వీరుడు, దొరలపై పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. కురుమ యువ చైతన్య సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించిన బండారు దత్తాత్రేయ దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని బహుకరించిన ఆది కృష్ణయ్య కురుమకు సన్మానం ఘనంగా చేశారుదొడ్డి కొమురయ్య గొప్ప విప్లవ వీరుడు, దొరలపై పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అని బండారు దత్తాత్రేయ కొనియాడారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గ కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షుడు మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమరయ్య అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో బలహీన వర్గాల పాత్ర గొప్పదన్నారు. కొమరయ్య తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారన్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు న్యాయం జరిగినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యం అవుతుందన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కొమురయ్య తన ప్రాణాలను లెక్కచేయకుండా నిజాం నియంతృత్వ పాలనను ఎదిరించి పోరాడరని గుర్తు చేశారు. ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కురుమ కులస్తులు రాజకీయంగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ మాట్లాడుతూ కురుమలకు కార్పొరేషన్ పదవులతోపాటు కురుమ కార్పోరేషన్ ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కిగౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, ఈశ్వరమ్మ యాదవ్, కొప్పుల నరసింహారెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, కేవైసీఏసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మందుల విద్యాసాగర్, కర్రే శంకర్, మందుల సత్యం, నర్రి వెంకన్న, కలర్ఫుల్ యూత్ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తూము శ్రవణ్ కుమార్‌ను శాలువాతో సన్మానించిన ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 03.( ప్రజా జ్యోతి):** మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆయనను శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూము శ్రవణ్ కుమార్ ప్రజా సేవలో ముందుండి ప్రజలకు సేవలందిస్తూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, పోచయ్య, మోహన్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 99 వ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన విగ్రహానికి చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని గుర్తుచేశారు. 1946లో జరిగిన పోరాటంలో రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అన్యాయం ఎదురైనప్పుడు మౌనం పాటించకుండా ధైర్యంగా ఎదిరించాలనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తుందని అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత విద్యతో పాటు విలువలను అలవరచుకొని సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య త్యాగం వృథా కాకుండా ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణి, కృష్ణా నాయక్, తాళ్లపల్లి నర్సింలు, ధవల్గారి గోపాల్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్, కరికే మీనాక్షి, దూత మల్లేష్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, కురుమ సంఘం మండల అధ్యక్షుడు కరికే వెంకటేష్, బండారి శైలజ ఆగి రెడ్డి,గుండాల రాములు, దండు సత్యం, కుర్వ మల్లేష్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, శేఖర్, మల్లేష్, ఎల్లన్న, కుమార్, చెవుల శంకర్, తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నీ నామమే మాకు శ్రీరామరక్ష జైవీర హనుమాన్

## టీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని చైతన్యపురి డివిజన్ ప్రజలందరూ విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురి నుండి సుష్మా పనామా మీదుగా బి ఎన్ రెడ్డి వరకు వేలాదిమంది తో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు జైహనుమాన్? నినాదాలతో ఎల్బీనగర్ హోరెత్తింది అని అన్నారు

# శివ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా ఘన విజయం సాధించిన ఆత్మీయ సోదరుడు శివా గౌడ్ కి శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ ,బీజేవైఎం నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,టిఏ సి మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి,మారం వెంకటేశ్వర్లు,గొల్లపల్లి రాంరెడ్డి,చందా నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,బీజేపీ నాయకులు శివ యాదవ్,బీజేపీ యువ మోర్చా నాయకులు నవీన్ రెడ్డి,మనోజ్ ముదిరాజ్,కిరణ్,సాయి పటేల్,అచ్యుత్ రెడ్డి, లోకేష్,రాజు గౌడ్,సంతోష్,విజయ్, పరమేశ్, గోపాల్, ఇతరులు పాల్గొన్నారు.

## తాడుబందు దేవస్థానానికి చేరుకున్న వీర హనుమాన్ విజయ యాత్ర -- మహా హారతితో ఘన ముగింపు



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రారంభమైన ఈ విజయ యాత్ర భారీగా పాల్గొన్న భక్తులతో తాడుబందులోని శ్రీ తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానంకు చేరుకుంది. విజయ యాత్రలో భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో పాల్గొని భక్తి పరవశాన్ని చాటారు. సంప్రదాయ వాద్యాలు, భజనలు, కీర్తనలు, హనుమాన్ భక్తుల ఊరేగింపులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. దేవస్థానం వద్ద భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన మహా హారతితో వీర హనుమాన్ విజయ యాత్ర ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆయన విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, జయశంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, శర్వాలింగం, ఇంద్రసేనారెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దామోదర్, జై సింహా రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభిప్రాయాలకి అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి

**-పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య**

**- నేడే పిజెటిఎయులో పంట మార్పిడి పై రైతు ప్రతినిధులతో సదస్సు**

**- పంట మార్పిడే ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తి కి పునాది**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** రైతుల అభిప్రాయాలకి అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. పంటమార్పిడి ప్రాముఖ్యత ని దృష్టి లో ఉంచుకొని రైతు సంఘాల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు,శాస్త్రవేత్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో శనివారం విస్తృత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయం లో వస్తున్న మార్పులని దృష్టి లో ఉంచుకుని అధిక దిగుబడి, ఉత్పత్తి అనే విధానం తో పాటు ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తి అనే విధానం తో వ్యవసాయ రంగం ముందుకు వెళ్లాల్సి ఉందని ఈ సందర్భంగా ఒక ప్రకటన లో వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారవ్యవస్థ కు పునాది పంటల మార్పిడే అని అయన అభిప్రాయ పడ్డారు. అదే విధంగా వివిధ రసాయనాల వాడకాన్ని గణనీయం గా తగ్గించాల్సిన అవసరం ఉందని అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. ఈ పంటల మార్పిడిని ప్రోత్సహించడం పై రైతుల అభిప్రాయాలను సేకరించడం కోసమే ఈ సదస్సు ని నిర్వహిస్తున్నామని జానయ్య తెలిపారు. దీనిలో రైతులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెల్లడించిన సూచనలు, అభిప్రాయాలని క్రోడీకరించి పంట మార్పిడి ప్రోత్సాహానికి ఏ రకమైన విధానాలు రూపొందించాలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు.



# ఇంటింటికీ సిపిఐ... విరాళాల పిలుపు

**- ప్రజా సమస్యల పరిష్కారానికి విరాళాలు**

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి పిలుపు**




**చేవెళ్ల, ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన "ఇంటింటికీ సిపిఐ" కార్యక్రమం రెండో రోజు చేవెళ్లలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి మాట్లాడుతూ.. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని విమర్శించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పాలకులు స్పందించడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను బలపర్చేందుకు విరాళాలు అవసరమని, ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, అంతారం గ్రామ వార్డు సభ్యురాలు జయమ్మ, పెంటయ్య, శ్రీను, యాదయ్య, బుచ్చయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలివద్రం ప్రారంభించిన వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** చలివేంద్రం ఒక నీటి బిందువు కాదు...అది మానవత్వపు మహాసముద్రం. దాహార్తికి నీరు ఇవ్వడం కంటే గొప్ప దానం లేదు అని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్. నల్లగండ్ల డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హిమ సాయి గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, హేమ సాటి గేటెడ్ కమ్యూనిటీ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..చలివేంద్రం ద్వారా అందించే ఒక గ్లాస్ నీరు,దాహంతో ఉన్నవారికి జీవం పోసినట్టే. అందుకే మన పెద్దలు నీరు దానం అన్నిటికంటే గొప్పది అని చెప్పేవారు అని,ఈ సేవలో ఎలాంటి స్వార్థం ఉండదు. కులం,మతం,వర్గం అనే తేడాలు లేకుండా అందరికీ సమానంగా నీరు అందించడం ద్వారా సమానత్వ భావనను చాటుతుందని అన్నారు..వేసవిలో ప్రజలకు మంచి నీరు అందించేందుకు కృషి చేస్తూ ముందుకు వచ్చిన నిర్వాహకులకు ధన్యవాదాలు,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు



వెంకటేశ్వర్లు,డి రాజు,కిరణ్,శ్రీనివాస్,మల్లికార్జున్ యాదవ్,కనకమామిడి నరేందర్ గౌడ్,రాములు గౌడ్,సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం


**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రేరణగా నిలిచిన వీరయోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని చేవెళ్లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య రైతుల హక్కుల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు చిరస్మరణీయమని, నేటి తరానికి ఆయన పోరాట స్ఫూర్తి మార్గదర్శకమని అన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం కోసం ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, కురువ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు నత్తి కృష్ణరెడ్డి, ఊరడి రాంప్రసాద్, కనకమామిడి మల్లా రెడ్డి, పెంజర్ల అనంత రెడ్డి, తలారి యాదయ్య, బేగరి నర్సిములు, చందు, గుండాల రాములు, మల్లేష్, దండు సత్యం, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్బెస్టాస్ కాలనీలో మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణ

## - ఓ వృద్ధ మహిళకు సహాయం చేసిన సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజ్





**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజక వర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయం పరిసరాల్లో గత 15 రోజులుగా ఓ వృద్ధ మహిళ తీవ్ర కష్టాల్లో జీవిస్తున్న సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఓం వృద్ధ మహిళ ఎలాంటి ఆహారం లేకుండా కేవలం నీళ్లు మాత్రమే తాగుతూ బతుకుతున్న పరిస్థితి అక్కడి ప్రజలను కలచివేసింది. ఈ విషయం తెలుసు కున్న సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజ్ వెంటనే స్పందించి ఈ మేరకు ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆమెకు కొంత మతి స్థిమితం సరిగా లేకపోవడంతో వివరాలు చెప్పలేక పోయింది. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ఆలస్యం చేయకుండా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి, ఆమె ఫోటోలు పంపించారు. పోలీసుల సహకారంతో ఆమెపై ఎలాంటి మిస్సింగ్ కంప్లైంట్ ఉందో పరిశీలించగా, కుటుంబ సభ్యుల వివరాలు లభించాయి. విచారణలో ఆమె శ్రీనివాస్ నగర్, ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో తన అక్క–బావ ఇంట్లో ఉండేదని తెలిసింది. తదుపరి జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ జగన్ ను సంప్రదించి, వారి సహకారంతో వృద్ధ మహిళను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆమె స్వగ్రామం జనగాం సమీపంలోని పాశరమట్ల గ్రామం కాగా, మున్నూరు కాపు కదారు కుటుంబానికి చెందినదిగా గుర్తించారు. ఈ ఘటనలో సామాజిక బాధ్యతను ప్రదర్శించిన పొన్నాల నాగరాజ్ ను స్థానికులు ప్రశంసిస్తున్నారు. సమయానికి స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన ఈ చర్య అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

# పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది... పదవులు దక్కుతాయి

## - టిపిసిసి ఉపాధ్యక్షుడు,, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** పార్టీ తల్లి లాంటిదని పార్టీ కంటే వేరే ఎవరు ఎక్కువ కాదని పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తే వ్యక్తిగత అభివృద్ధి కూడా సాధ్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు,, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కూకట్ పల్లి నియోజకవర్గం స్థాయిలో వివిధ స్థాయిలో పదవులు పొందిన 11 మంది నాయకులతో పాటు వివిధ పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన శుక్రవారం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. వారిని శాలువాలతో సన్మానించి అభినందించి వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లా పార్టీ పదవుల్లో నియామకం కోసం నియోజకవర్గంలో కులాలు, మతాలు, సీనియారిటీ, సిన్సియారిటీ హానెస్టీ వంటి ఎన్నో గుణగణాలను పరిగణలోకి తీసుకొని పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీ తీవ్రకష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీని విడవకుండా పార్టీ కోసం కష్టపడి నాటి అధికార పక్షాన ఎదిరించి నిలబడి కేసులను తట్టుకొని పోరాటం చేసిన వారిని పార్టీ తప్పకుండా గుర్తుపెట్టుకుంటుందన్నారు. పదవులు పొందిన వారు సైతం భవిష్యత్తు లో పార్టీ కోసం సైనికుల మాదిరి కష్టపడి పని చేయాలని సూచించారు . ఇదే తరహాలో మన నాయకుల పనితీరు కొనసాగితే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లను పార్టీ గెలిచి తీరుతుంది అన్నారు. పార్టీ ఉపాధ్యక్షుడిగా, నియోజకవర్గ ఇన్చార్జిగా అందర్నీ సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి )**అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరూ లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్ధిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ లబ్ధిదారుడు తోట నాగేశ్వర రావు తండ్రి టీ. రామదాసు కు 1,50,000/–(లక్షయాభై వేల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన ఎం. నర్సింగ్ రావు తండ్రి ఎం.ఆనంద్ రావుకు 2.00 లక్షలు (రెండు లక్షల రూపాయలు) మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సుధాకర్, కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, జల్ద లక్ష్మీ నారాయణ, ఎర్వ సాయి కిరణ్ (బంటి), ఎండీ. నసీరుద్దీన్, ఆంజనేయులు, రమణా రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి, కల్లెం శ్రీనివాస్, రహీం, అల్లావుద్దీన్, డీజే. రమేష్, తిమ్మయ్య, రాంచందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వీరత్వానికి ప్రతీక శివాజీ మహారాజ్

## - బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రంగారెడ్డి కాలనీలో ఆయన విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ భారత చరిత్రలో అజరామరమైన స్థానాన్ని సంపాదించుకున్న మహానుభావుడని అన్నారు. ఆయన వీరత్వం, ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. దేశ రక్షణ, స్వాభిమాన పరిరక్షణ కోసం శివాజీ చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. నేటి యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన ధైర్యం, నాయకత్వ లక్షణాలు సమాజ నిర్మాణంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, శ్రీకాంత్ రెడ్డి, జై సింహారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగూడెం గ్రామ బొడ్రాయి మరియు గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి )** పటాన్చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ చౌదరిగూడెం గ్రామ బొడ్రాయి మరియు గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ చౌదరిగూడెం గ్రామ బొడ్రాయి మరియు గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు కుమ్మరి కృష్ణ, మద్దూరి పెంటేష్, మద్దూరి కార్తీక్, ఎక్స్ ఎంపీటీసీ బాసెట్టి రాజు, జిన్నారం బీఆర్ఎస్ ప్రెసిడెంట్ నల్తూరి రాజేష్, నాయకులు అశోక్, అనిల్, నిఖిల్, బిట్టు మరియు స్థానికులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఐఎఫ్‌హెచ్‌ఈలో ఘనంగా ప్రారంభమైన త్రిధి--26 ముఖ్యఅతిధిగా హాజరైన అక్కినేని అమల




హైదరాబాద్: ఐసిఎఫ్ఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక మూడు రోజుల అండర్‌గ్రాడ్యుయేట్ సాంస్కృతిక ఉత్సవం 'త్రిథి--26' విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. త్రిథి--2026 కన్వీనర్ మరియు ఐసిఎఫ్ఐ లా స్కూల్ అసిస్టెంట్ డీన్ (స్టూడెంట్ యాక్టివిటీస్) డా. ఏ. అరుణ్ కుమార్ స్వాగత ప్రసంగం చేశారు. ఐఎఫ్‌హెచ్ఈ వైస్ చాన్సలర్ ప్రొఫ్. డా. టమ్మా కోటి రెడ్డి అధ్యక్షప్రసంగం చేశారు. ఐఎఫ్‌హెచ్ఈ రిజిస్ట్రార్ ప్రొఫ్. ఎస్. విజయలక్ష్మి నిర్వహణ బృందం కృషిని అభినందించారు. అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా డైరెక్టర్ అమల అక్కినేని మాట్లాడుతూ తమ అభిరుచులను నిబద్ధతతో అనుసరించాలని, సృజనాత్మకత, సామాజిక బాధ్యత, నిరంతర అభ్యాసం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. 'బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్' సంస్థతో తన దీర్ఘకాల అనుబంధాన్ని ప్రస్తావించారు. జంతు సంక్షేమం, రక్షణ చర్యలు, స్టెరిలైజేషన్ కార్యక్రమాలు, క్రూరత్వ నిరోధం, మానవతా పరిరక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. జంతువుల పట్ల కరుణ చూపడం సమాజ నైతిక బలాన్ని ప్రతిబింబిస్తుందని, విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# దొడ్డి కొమురయ్య పోరాటమే స్ఫూర్తి

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్**



**చేవెళ్ల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడైన దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ అన్నారు. దొడ్డి కొమురయ్య 99 వ జయంతి సందర్భంగా చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని తెలిపారు. భూమి, భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థుల సమస్యలు, విద్యా వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, వినోద్, అరవింద్, పాండు, వినోద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**చేవెళ్ల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** ఆలూరు ఫీడర్ పై పనుల నేపథ్యంలో నేడు (ఏప్రిల్ 4) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఆలూరు, దేవుని ఎర్రవల్లి, చెన్వెల్లి, రేగడిగానాపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలు ప్రభావితమవుతాయని పేర్కొన్నారు. ప్రజలకు కలిగే ఇబ్బందులను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# దోపిడి దొంగల లూటీ బంగారం అపహరణ

**యాచారం, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** తాళం వేసి ఉంచిన ఇంట్లోకి దోపిడి దొంగలు చొరబడి బీభత్సం చేయడంతో పాటు బంగారం లూటీ చేసిన సంఘటన యాచారం ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. నందివనపర్తి గ్రామానికి చెందిన పగిళ్ల రోజా (26) తన ఇంట్లో దొంగలు చొరబడి బంగారం నగలు అపరించారని శుక్రవారం ఠాణాలో పోలీసులకు ఫిర్యాదు చేశారని సిఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 2న రాత్రి రోజా..కుటుంబ సభ్యులతో కలిసి బయటికి వెళ్లారని ఇదే అదునుగా భావించి గుర్తుతెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారని చెప్పారు. బీరువాల్లో ఉన్న రెండు తులాల బంగారం, కొంత వెండితోపాటు నగలు మరియు నగదు అపహరించినట్లు తెలిపారు. ఈ నెల 3న ఉదయమే రోజా కుటుంబ సభ్యులు ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఈ ఘటన వెలుగులోనికి వచ్చిందని చెప్పారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

# మంగలి బాలయ్యకు సిపిఐ నేతల నివాళులు



**చేవెళ్ల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** మాజీ సిపిఐ సీనియర్ నాయకుడు మంగలి బాలయ్య అకాల మరణం పట్ల సిపిఐ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని నాయకులు శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. బాలయ్య పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఎం. ప్రభులింగం, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, పాపయ్య, షాబాద్ మండల మాజీ కార్యదర్శి నక్క జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవా పరమోధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ప్రారంభం

**-అల్వాల్ సీఐ ప్రశాంత్ సాగర్ చేతుల మీదుగా ప్రారంభం**

**- వేసవిలో ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించిన సేవా కార్యక్రమం**

**అల్వాల్, ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం వేసవి తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు శుద్ధమైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు సేవా పరమోధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఆరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్వాల్ సీఐ ప్రశాంత్ హాజరై రిబ్బన్ కట్టింగ్ చేసి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీటిని అందించడం గొప్ప సేవా కార్యక్రమమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని కొనియాడారు. సేవా పరమోధర్మ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజాసేవే తమ ముఖ్య లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సంకల్పించారు. ఎండల వేళలో పాదచారులు, కార్మికులు, ప్రయాణికులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గైక్వాడ్, ప్రకాశ్ పట్వాస్కర్, అభినాష్, అజిత్, రాజులాల్, సుధాకర్, జగన్ మోహన్




రెడ్డి, శ్రీను, లింబగౌడ్, పద్మిని, గాయత్రి, సోఫ్ని జాధవ్, హితేష్, రేఖ, ఆకాశ్, శంకర్ బట్టి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, సేవకులకు స్థానిక ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ప్రజాసేవే పరమో ధర్మం" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ సేవా పరమోధర్మ ఫౌండేషన్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా 9 మందికి రూ.3.72 లక్షల సహాయం**



**అల్వాల్, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి )** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం సహాయ నిధి)కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేసి వారి సమస్యలను ఆప్యాయంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 9 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయబడగా, మొత్తం ఆర్థిక సహాయం విలువ రూ. 3,72,000/-గా ఉంది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఉపశమనం కలిగించనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా సహాయం అందేలా తనవంతు కృషి కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అత్యవసర పరిస్థితుల్లో ఈ నిధి ఒక పెద్ద తోడ్పాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్, సురేష్, మోసిన్, సోమయ్య, రాజు, అరవింద్, పవన్ కుమార్, ప్రశాంత్ రెడ్డి తదితరులు

## ఉప్పల్--నారపల్లి కారిడార్ పేరు...

# రాజకీయాలకు బలి కాకూడదు




**ఉప్పల్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్‌కు దివంగత నేత బండారి రాజిరెడ్డి పేరు పెట్టడంపై మాజీ ఎమ్మెల్యే మీద విమర్శలు గుప్పించారు కానీ ఇది కేవలం పేరు వివాదం కాదు ప్రజల భావోద్వేగాలపై జరుగుతున్న రాజకీయ ఆట అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు ఇది ఒక పేరు కాదు నిలువెత్తు ఒక సేవా చరిత్ర కు నిలువెత్తు స్మారకం అని ఆయన అన్నారు ఈ సందర్భంగా కాప్రా లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దాదాపు 150 కోట్ల తో సీ ఎం ఆర్ ఫ్ తో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగింది అని ఆయన అన్నారు మంత్రి తో మాట్లాడి వర్క్ మంజూరు చేయడం జరిగింది అని ఆయన అన్నారురాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారి రాజిరెడ్డి పేరు పెట్టడాన్ని మాజీ ఎమ్మెల్యే వ్యతిరేకించడం పట్ల తీవ్రంగా ఖండించారు. బండారి రాజిరెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఎమ్మెల్యేగా టీటీడీ బోర్డు మెంబర్ గా ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేశారని పేర్కొన్నారు. ఆ సేవలకు గుర్తింపుగా ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఆయన పేరు పెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వాజపేయి పేరును జాతీయ రహదారికి పెట్టాలని సూచించారు బీజేపీ మాజీ ఎమ్మెల్యే అర్థరహితంగా మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని బండారి లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు"మాకు బీజేపీపై ద్వేషం లేదు దేశానికి సేవ చేసిన అటల్ బిహారీ వాజపేయి పట్ల అపారమైన గౌరవం ఉంది. అలాంటి మహానేత పేరు పెట్టాలంటే మేమే ముందుంటాం!" అని స్పష్టం చేశారు అయితే వెంటనే గట్టిగా హెచ్చరించారు"అందరూ మౌనంగా ఉన్నప్పుడు ఒక్కరే వ్యతిరేకించడం వెనుక ప్రజాహితం లేదు రాజకీయ లాభాలే కనిపిస్తున్నాయి!"

ఇంకా తీవ్రంగా స్పందిస్తూ---

**"నేను ఎప్పుడూ అక్రమాలకు పాల్పడలేదు పార్కులు కబ్జా** నా రాజకీయాలు కావు!" అంటూ బీజేపీ మాజీ ఎమ్మెల్యేపై ఘాటు విమర్శలు చేశారు. దివంగత బండారి రాజిరెడ్డి గురించి మాట్లాడుతూ ఎమ్మెల్యే గా వున్న సమయం లో స్వంత నిధులతో రోడ్లు వేయడం భవనాలు కట్టివ్వడం జరిగింది అని ఆయన అన్నారు. "ప్రజల కోసం బ్రతికిన నాయకుడు ప్రజల కోసం పోరాడిన మహానేత అలాంటి వ్యక్తి పేరును వ్యతిరేకించడం అంటే ప్రజల మనసును అవమానించడం!" అని అన్నారు"అభివృద్ధికి రాజకీయ రంగు వేయొద్దు... ప్రజల భావోద్వేగాలతో ఆటలాడొద్దు! అధికారంలో ఉన్నా లేకపోయిన ప్రజల కోసం నిధులు తీసుకు రావడం మా బాధ్యత మా పోరాటం ఆగదు!"అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహ మహోత్సవ కార్యక్రమం

## - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ పోరాటాలకు ప్రాణం పోసిన అమరవీరుడు, నిర్భయ స్వభావం కలిగిన వీరయోధుడు దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా, మన్సూరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డులో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎల్.బి.నగర్ కురుమ యువ చైతన్య సమితి వారు ఎస్.కె గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు కురుమ సంఘం అభివృద్ధి కోసం కోకాపేటలో సుమారు 500 కోట్ల విలువ గల 5 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ ప్రాంగణ అభివృద్ధి కోసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో అవసరమైన పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. అలాగే కురుమ కుటుంబాలతో తనకు చిన్ననాటి నుండి ఉన్న అనుబంధాన్ని తెలుపుతూ, కురుమ సోదరులు ఐక్యతతో ముందుకు సాగి, విద్య, ఉపాధి, రాజకీయ మరియు ఆర్థిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్, ఎల్.బి.నగర్ అధ్యక్షులు కుల్నే మల్లేశం, నర్రి వెంకన్న, నర్రి ఆంజనేయులు, మంజుల సత్యం, బాలం రమేష్, నర్రి లింగం, యమ్మె యాదగిరి, సార శంకరయ్య, తంగెళ్ల బీరప్ప, నర్రి జంగయ్య, నెర్రి యాదయ్య, నర్రి సుగ్రీవ, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు

## - కాలనీ వాసులకు ప్రొసీడింగ్స్ అందజేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అవుతూనే ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగా నిధులు మంజూరు అవుతున్నాయి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి ఇతర ప్రభుత్వ పెద్దలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు 1. రామంతాపూర్ డివిజన్‌లోని సత్యనారాయణస్వామి ఆలయం నుంచి మార్కేండేయ స్వామి ఆలయం వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం రూ. 60 లక్షల నిధులు మంజూరు. 2) రామంతాపూర్‌లోని భరత్‌నగర్ కమ్యూనిటీహాల్‌కు పెయింటింగ్, షెడ్ నిర్మాణం, ఫ్లోరింగ్, కంపౌండ్‌వాల్ నిర్మాణం, ఇతర మరామ్మతులకు రూ. 20 లక్షలలి నిధులు మంజూరు. 3.) చిలుకానగర్ గుట్ట మీద కురుమ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి రూ. 30 లక్షల నిధులు మంజూరు 4.) చిలుకానగర్‌లోని వడ్డెర సంఘం భవనం గ్రౌండ్, మొదటి అంతస్తు నిర్మాణానికి రూ. 34.25 లక్షల నిధులు మంజూరు 5. బీరప్పగడ్డలోని రామాలయం కమ్యూనిటీహాల్ బ్యాలన్స్ పనుల కోసం రూ. 15.75 లక్షల నిధులు



మంజూరు 6. ఉప్పల్ డివిజన్‌లోని శేషసాయినగర్‌లో అంతర్గత రహదారుల నిర్మాణానికి రూ. 45 లక్షల నిధులు మంజూరు ఈ కార్యక్రమం లో చిలకనగర్ వడ్డెర సంఘం నాయకులు చిలకనగర్ కురుమసంఘం నాయకులు ఉప్పల్ శేషసాయి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుభీరప్ప గడ్డ దేవాలయం సభ్యులు, రామంతాపూర్ భారత్ నగర్ కాలనీ సభ్యులు రామంతాపూర్ ఇందిర నగర్ కాలనీ వాసులు రామంతాపూర్ చిలుకానగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఉప్పల్ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యాలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు



**ఉప్పల్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి** రామంతపూర్ పబ్లిక్ స్కూల్ దగ్గర ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ గురించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేసిన అనుచిత వాక్యాల పై తీవ్రంగా ఖండిస్తూ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. బండారి లక్ష్మారెడ్డి సూటిగా ప్రశ్నిస్తూ ఎవరు గాల్లో గెలిచింది మీరా మేమా ప్రజలకు డబ్బు పంచి ప్రజలను మభ్యపెట్టి మీరు గెలిచిన గెలుపు ఒక గెలుపేనా ప్రజలకు ఆనాటి నుండి ఈనాటి వరకు అండగా నిలిచింది ప్రభాకర్ ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ రావడానికి కారణం కూడా ప్రభాకర్ మీకు దమ్ముంటే తక్షణమే మీ పదవికి రాజీనామా చేసి ఎలక్షన్లో రండి అప్పుడు చూసుకుందాం మా బీజేపీ బలమేంటో చూపిస్తాం తక్షణమే మీరు చేసిన అనుచిత వాక్యాలు వెనక్కి తీసుకొని మా ప్రభాకర్ కు క్షమాపణలు చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తూ అంతేకాకుండా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడారికి సంబంధం లేని వ్యక్తుల పేర్లు పెట్టడానికి తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ కు భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్పేయి పేరు పెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, ముత్తినేని జగదీష్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, వేముల సోమశేఖర్ గౌడ్, బండి పద్మ, గడ్డం సాయికిరణ్, కొంపల్లి ఉపేందర్, రవీందర్ రెడ్డి, రఘుపతి గౌడ్, గీత సాడినేని, దర్శనాల సుధాకర్, సంకూరి కుమారస్వామి, ఎల్లాచారి, చింతకింద ప్రవీణ్, వేముల వెంకన్న గౌడ్, నారాయణదాసు, తమ్మలి రవి, పలుగుల అంజయ్య పటేల్, మహేశ్వర్ రెడ్డి, కొండేరు స్రవంతి, సువర్ణ షిండే, ఇలిటం నరసింహారెడ్డి హరిబాబు, రమేష్, పర్వతాలు, శివ, జెట్టా ధీరాజ్, సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో దోమ మండల్ కిష్టాపూర్

## చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 03** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ. దోమ మండల్ కిష్టాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణకు ఈరోజు ముఖ్య అతిథులుగా మన్యశ్రీ మందకృష్ణ మాదిగ గౌరవ శ్రీ, గడ్డం ప్రసాద్ ఎమ్మెల్యే శాసనసభ తెలంగాణ రాష్ట్ర స్పీకర్ దోమ మండల్ కిష్టాపూర్ గ్రామనీకి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు వివిధ గ్రామాల అధ్యక్షులు చౌ డాపూర్ మండల ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు యువజన సంఘాల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం! రండి రారండి.



# తల్లి దీవెన పథకంతో ఆడపిల్లల వివాహాలకు అండగా కౌన్సిలర్ జగపతి యాదవ్

## - వాగ్దానం నిలబెట్టుకున్న అప్పోజిగూడ 19వ వార్డు ప్రజాప్రతినిధి

## - సింధుజ వివాహానికి ?41,000 చెక్కు అందజేత



**మొయినాబాద్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి)**అప్పోజిగూడ 19వ వార్డు కౌన్సిలర్ కల్లెంల జగపతి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కార్యరూపంలో చూపిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి ఆడపిల్ల వివాహానికి “తల్లి దీవెన” పథకం కింద ?41,000 ఆర్థిక సహాయం అందిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, గ్రామ ప్రజల విశ్వాసాన్ని మరింతగా పెంపొందిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వజ్రలింగం -- హేమలత దంపతుల కుమార్తె సింధుజ వివాహ వేడుకలో పాల్గొన్న కౌన్సిలర్, రెండవ చెక్కును ?41,000 రూపాయలుగా అందజేశారు. ఈ సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఆడపిల్ల పెళ్లికి అన్నగా అండగా ఉంటానని కౌన్సిలర్ కల్లెంల జగపతి తెలిపారు. సమాజంలో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక నాయకులు పాల్గొని కౌన్సిలర్ సేవలను ప్రశంసించారు

# ఉప్పల్ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై నాచారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**ఉప్పల్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి** ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం హెచ్ఎంటి నగర్ కమాన్ ముందు బిజెపి నాయకులు మొత్తం మూడు డివిజన్లోనుంచి 12 మంది హెచ్ఎంటి కమాన్ ముందు ధర్నా చేసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం బిజెపి గోపాల్ అభి క్యా హువా బిఎల్ఆర్ మార్గయా అంటూ నినాదాలు చేయడం జరిగింది ఇది కాకుండా ఎమ్మెల్యే ను ఖబర్దార్ అంటూ నియోజకవర్గంలో ఎక్కడ తిరుగనియమంటూ బెదిరింపులకు దిగడం జరిగింది ఇదే విషయమై నాచారం మరియు హెచ్ఎంటి నగర్ డివిజన్ బారాసా నాయకులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్కు చేరి గోపాల్ గౌడ్ పై ఫిర్యాదు చేయడం జరిగింది గోపాల్ గౌడ్ అనే వ్యక్తి ఇప్పటికీ పలుమార్లు అకారణంగా గొడవలు సృష్టించి నాచారంలో ఉన్నటువంటి ప్రశాంత వాతావరణాన్ని పాడు చేస్తున్నాడని తక్షణమే తనపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఫిర్యాదు స్వీకరించినటువంటి ఇన్స్పెక్టర్ ధనుంజయ గౌడ్ లీగల్ ఒపీనియన్ తీసుకొని తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది అనంతరం పోలీస్ స్టేషన్ ముందు నినాదాలు చేయడం జరిగింది.

# అల్వాల్‌లో దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం

## ఈ నెల 25 నుంచి 27 వరకు ఉత్సవాలు -

## - భక్తులు భారీగా పాల్గొనాలని పిలుపు



**ఆల్వాల్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి )**అల్వాల్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రథమ వార్షికోత్సవానికి సంబంధించిన ఆహ్వానపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ శనివారం నుండి 27వ తేదీ సోమవారం వం-కు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరుగనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు, పురజనులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, నిర్వహణ సభ్యులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేటలో నేడు "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం







**మోమిన్‌పేట, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)**మోమిన్‌పేట మండల కేంద్రంలో నేడు "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం భక్తి, ఉత్సాహ వాతావరణంలో నిర్వహించబడతుంని. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ స్టేట్ యూనియన్ సర్వే ల్యాండ్ అసోసియేషన్ప ప్రెసిడెంట్ షద్రక్ సుధాకర్ మోమిన్ పేట క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల క్రైస్తవ సంఘాలు రావాలని ఆయన కోరారు. ఉదయం వేళ ప్రారంభమైన ఈ రన్‌లో మహిళలు, యువత, పిల్లలు సహా పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు. యేసుక్రీస్తు ప్రేమ, శాంతి సందేశాలను ప్రజల్లో విస్తరించాలనే ఉద్దేశంతో పాల్గొన్న వారు వీధుల గుండా ర్యాలీగా పరుగెత్తారు. చేతుల్లో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని "ప్రేమ -- సేవ -- విశ్వాసం" వంటి సందేశాలను ప్రదర్శించారు. కార్యక్రమం సందర్భంగా ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించబడుతూ, యేసుక్రీస్తు పునరుత్థాన సందేశాన్ని ప్రచారం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 4న దేశంలోని వందలాది ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరుగుతోందని వెల్లడించారు అనంతరం వాల్ పోస్టర్ విడుదల చేశారు

# మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌కు స్వల్ప మార్పులు

## మండల విద్యాధికారి ఎస్.మహిపాల్‌రెడ్డి




**యాలాల (ఏప్రిల్ 3:)** ప్రజా జ్యోతి యాలాల్ మండలంలో నిర్వహించాల్సిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ముందుగా జడ్‌పీహెచ్ఎస్ (పురుషులు) యాలాలలో ఏప్రిల్ 4వ తేదీన నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు మండల విద్యాధికారి ఎస్. మహిపాల్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు,అదే తేదీన (శనివారం) ఉదయం 8 గంటలకు మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు టాలెంట్ సెర్చ్ ప్రశ్నపత్రాలను సిఆర్‌పీల ద్వారా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 5వ తరగతి విద్యార్థులందరికీ టాలెంట్ టెస్ట్ నిర్వహించి,సమగ్రంగా మూల్యాంకనం చేయాలని సూచించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మొదటి మూడు స్థానాలు (1ర్, 2అన, 3తీన) సాధించిన వారికి మెడల్స్ ప్రశంసాపత్రాలు అందజేయవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాల స్థాయి పరీక్షల అనంతరం కాంప్లెక్స్ స్థాయి మండల స్థాయి టాలెంట్ సెర్చ్ పరీక్షలను తరువాత నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వెల్లడించారు.

# మా భూముల్లోకి వస్తే దాడి చేసేందుకైనా సిద్ధమే

### రాళ్లతో కొట్టైనా అధికారుల్ని అడ్డుకుంటాం
### మా భూములు జోలికి వస్తే ఊరుకునేది లేదు
### దీక్షలో ఆవేదనను వెలిబుచ్చిన గిరిజన రైతులు
### 18వ రోజుకు చేరుకున్నా గిరిజన రైతులు దీక్షలు
### ఒక్కొక్కరిగా పదిమంది రైతులని ఐక్యం చేస్తాం



**యాచారం, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** తాతల ముత్తాతల నుంచి తాము వ్యవసాయ భూములు సేద్యం చేసుకుంటున్నామని ఈ భూములను ఎవరు కూడా తమకు ఇవ్వలేదని నాడు ఫార్మాసిటీ పేరుతో, నేడు ఫ్యూచర్ సిటీ గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు తమ భూముల్ని లాక్కుంటుందని ప్రాణం పోయినా భూములు ఇచ్చేది లేదని రైతులంతా ముక్తకంఠంతో చెప్పారు. మర్లకుంట తండాలో గిరిజన రైతుల నిరవధిక నిరాహార దీక్షలు శుక్రవారం 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. గైరాన్ భూములను తీసుకున్నారని పట్టా భూములను కూడా లాక్కుంటున్నారని తమ ఆవేదనను వెలిబుచ్చారు. పైపెచ్చు తమ భూములకి ఎలాంటి రైతు సంక్షేమ పథకాలు వర్తించడం లేదని గగ్గోలు చెందారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వస్తే రైతులకు అండగా ఉంటామని కాంగ్రెస్ నేతలు హామీలు ఇవ్వడంతో రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మార్చి రైతుల భూములపై విషం చిమ్ముతుందని మండిపడ్డారు. ఆర్డిఓ, కలెక్టర్.. తమ భూములకు రూ. 40 లక్షలు, రూ. 50 లక్షలు వరకు ఇస్తామని చెప్పి రైతుల్ని మభ్యపెట్టి మాయ చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో తాము ఎక్కడికి వెళ్లి బతకాలని తమకు చిన్నచిన్న పిల్లలు ఉన్నారని వారందరినీ లక్షలు వెచ్చించి చదివిస్తున్నామని చెప్పారు. బంగారం రేటు లక్ష రూపాయలకు పైగా పెరిగిందని వాళ్లకు ఏం పెట్టి పెళ్లిళ్లు చేయాలని రైతులు ప్రశ్నించారు. ఏళ్లుగా ఇన్ని ఇబ్బందులు పెడుతుంటే రైతులు సహించేది ఎలా అని తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. తమ పిల్లలకి పెళ్లిళ్లు చేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తాత ముత్తాతల నుంచి తమకు భూములు వచ్చాయని ఏ ఎమ్మెల్యే, ఇందిరమ్మ, సోనియా గాంధీ ఇవ్వలేదని చెప్పారు. కలెక్టర్, ఆర్డిఓ, అధికారులు, రాజకీయ నాయకులు ఎవరు దిగి వచ్చిన దీక్ష నుంచి ససేమిరా కదిలేది లేదని తెగేసి చెప్పారు. ఏదేమైనా తమ భూముల్ని ఆన్లైన్లో నమోదు చేయాల్సిందేనని ఘంటా పదంగా చెప్పారు. ఒక్కొక్కరు పదిమంది రైతులని ఐక్యం చేస్తామని అధికారులు వస్తే కారంబెట్టైనా, రాళ్లతో కార్లు పగలగొట్టి అయినా అధికారుల్ని అడ్డుకుంటామని చెప్పారు. వాళ్లకి ఫామ్ హౌస్ లు ఉన్నాయని మా పిల్లలకు ఏమున్నాయి అని ప్రశ్నించారు.

# మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌కు స్వల్ప మార్పులు

## -మండల విద్యాధికారి ఎస్.మహిపాల్‌రెడ్డి

**యాలాల (ఏప్రిల్ 3:)** ప్రజా జ్యోతి యాలాల్ మండలంలో నిర్వహించాల్సిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో స్వల్ప మార్పులు చోటుచేసుక ున్నాయి. ముందుగా జడ్‌పీహెచ్ఎస్ (పురుషులు) యాలాలలో ఏప్రిల్ 4వ తేదీన నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు మండల విద్యాధికారి ఎస్. మహిపాల్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు,అదే తేదీన (శనివారం) ఉదయం 8 గంటలకు మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు టాలెంట్ సెర్చ్ ప్రశ్నపత్రాలను సిఆర్‌పీల ద్వారా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు 5వ తరగతి విద్యార్థులందరికీ టాలెంట్ టెస్ట్ నిర్వహించి,సమగ్రంగా మూల్యాం కనం చేయాలని సూచించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మొదటి మూడు స్థానాలు (1ర్, 2అన, 3తీన) సాధించిన వారికి మెడల్స్ ప్రశం సా పత్రాలు అంద జేయవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాల స్థాయి పరీక్షల అనంతరం కాంప్లెక్స్ స్థాయి మండల స్థాయి టాలెంట్ సెర్చ్ పరీక్షలను తరువాత నిర్వహి ంచనున్నట్లు మండల విద్యాధికారి వెల్లడించారు.



# చెన్గేష్ పూర్ కల్లు దుకాణాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు!

**-ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా.!**

**-కల్తీకల్లు విక్రయిస్తే చర్యలు తప్పవు**

**-ఎక్సైజ్ ఎస్సై రవికుమార్**



**తాండూరు ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాల్లో కల్లుగీత కార్మికులు సొసైటీగా ఏర్పాటు చేసుకుని కల్లు విక్రయాలు జరుపుకుంటున్నారు. ఇట్టి కల్లు సొసైటీ సభ్యులు తయారుచేసిన కల్లును దుకాణంలో విక్రయించే క్రమంలో తాండూరు ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలలో బాగమంటూ కల్లు ను ధ్వంసం చేసి కల్లు విక్రయాలను అడ్డుకున్నట్లు స్థానిక కల్లు గీత కార్మికులు( కల్లు సొసైటీ సభ్యులు )చెప్పారు. గ్రామంలో సొసైటీ సభ్యులము కల్లు విక్రయించుకోవడంతో కొందరు కావాలని మాపైనే తిరుగుబాటు చేస్తున్నారని ఈనెల 1నతాండూరు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు కళ్ళు సొసైటీ సభ్యులు చెప్పారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించడం లేదంటూ సొసైటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన మా దుకాణాలపైనే ఎక్సైజ్ పోలీసులు దాడులు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తపరిచారు. ఎక్సైజ్ శాఖ పోలీసులు కూడా ఓవర్గానికి మద్దతు తెలుపుతూ మరో వర్గంపై దాడులు చేయించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై ఎక్సైజ్ శాఖ ఎస్సై రవికుమార్ ను వివరణ కోరగా చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసుకున్న సొసైటీ సభ్యులు అదే గ్రామంలో తయారుచేసిన కల్లును విక్రయించుకోవడం కోసం అనుమతులు ఉన్నాయని చెప్పారు. బయట ప్రాంతం నుండి కల్లు వాహనం ద్వారా తీసుకువచ్చి విక్రయిస్తున్నారు అనే దానిపై ఎలాంటి. ఫిర్యాదు రాలేదని చెప్పారు.

